

ప్రజా న్యూస్

— నెట్‌వర్క్ —

నిజం.. సమాజం.. ప్రజా కోసం.. || తెలుగు దినపత్రిక



తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 158,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,శుక్రవారం , తేదీ :03-10-2026



తెలంగాణలో మండుతున్న ఎండలు.. పలుచోట్ల 37 డిగ్రీల ఉష్ణోగ్రత

- తెలంగాణలో మళ్లీ పెరిగిన ఎండల తీవ్రత
- ఆదిలాబాద్‌లో గరిష్ఠంగా 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- రాష్ట్రం నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రారంభం

హైదరాబాద్: తెలంగాణలో ఎండల తీవ్రత మళ్లీ పెరుగుతోంది. నైరుతి రుతుపవనాల

ప్రధాని మోదీ కనుసన్నల్లో ఈసీ అధికారులు పని చేస్తున్నారు

భవిష్యత్తులో నరేంద్ర మోదీని అధికారంలో నుంచి దించడానికి దారితీస్తుంది

- రాహుల్, ప్రియాంకలపై పోలీసుల దాడి మోదీ, అమిత్ షాల అసహనానికి నిదర్శనం
- దేశంలో పౌరుల ఓటు హక్కును హరించేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ కుట్ర పన్నుతోంది
- దేశ ప్రజలను రెండు వర్గాలుగా విభజించేందుకు కేంద్రం ప్రమాదకర క్రీడకు తెరలేపింది
- ప్రధాని మోదీ ఆదేశాల మేరకే సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ వ్యవహరిస్తున్నారు



న్యూఢిల్లీ: దేశంలో పౌరుల ఓటు హక్కును హరించేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ కుట్ర పన్నుతోందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీ కనుసన్నల్లోనే ఎన్నికల సంఘం అధికారులు పనిచేస్తున్నా రని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో తప్పు లు చేసిన వారిని వదిలేసి, ఆ తప్పు లను సరిదిద్దాలని డిమాండ్ చేసిన రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, మల్లి కార్జున ఖర్గేలతో పాటు ఇండియా కూటమి నేతలను అరెస్టు చేయడం ప్రజా స్వామ్యాన్ని అపహా స్యం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్, ప్రియాంకలపై పోలీసుల దాడి మోదీ, మిగతా 2 లో

రైతులకు బేడీలా?

కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఆగ్రహం



- జూరాల నీటి కోసం ఆందోళన చేసిన రైతులపై కేసులు నమోదు
- ప్రభుత్వ చర్యపై తీవ్రంగా మండిపడ్డ మాజీ మంత్రి హరీశ్ రావు
- ఇది ప్రజా పాలన కాదు, ప్రజా పీడన అంటూ విమర్శలు
- రైతులపై కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్
- లేదంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక



సీఎం అయ్యాక నన్ను స్టింగ్ ఆపరేషన్‌తో ఇరికించే ప్రయత్నం.

డీకే శివకుమార్ సంచలన ఆరోపణలు

- తన వద్ద ఫొటోలు, పత్రాలు ఉన్నాయని వెల్లడి
- పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు ప్రకటన
- స్టింగ్ వెనుక ఉన్నవారు ఎవరో తెలుసన్న సీఎం
- అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- తనతో పాటు మరికొందరిపై స్టింగ్స్ జరుగుతున్నాయని ఆరోపణ



బాలీవుడ్‌లో విషాదం.. ప్రముఖ నటుడు

నానా పటేకర్ కన్నుమూత

బాలీవుడ్ నటుడు నానా పటేకర్ (75) గుండెపోటుతో కన్నుమూత

హైదరాబాద్: భారతీయ సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విలక్షణ నటనకు చిరునామాగా నిలిచిన ప్రముఖ నటుడు నానా పటేకర్ (75) గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. గోవాలోని తన నివాసంలో ఆయనకు తీవ్రమైన గుండెపోటు రావడంతో మిగతా 2 లో

గోవాలోని తన నివాసంలో అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తరలింపు
తెల్లవారుజామున 5:20 గంటలకు మృతి
చెందినట్లు వైద్యులు వెల్లడి
మూడు జాతీయ అవార్డులు, పలు ఫిలింఫేర్
పురస్కారాలు అందుకున్న నానా

మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు సాధనం

దేశంలోని ప్రతీ జిల్లాకు 5జీ సేవలు విస్తరించాయన్న మోదీ

- మొబైల్ ఇంటర్నెట్ వేగం 2022తో పోలిస్తే 10 రెట్లు పెరిగిందని వెల్లడి
- డిజిటల్ ఇండియా ద్వారా సాంకేతిక అంతరాలను తగ్గించామన్న ప్రధాని
- కోవిడ్ సమయంలో డిజిటల్ వ్యవస్థ దేశాన్ని నడిపించిందని వ్యాఖ్య



ఢిల్లీ: భారత టెలికాం రంగం కేవలం నెట్‌వర్క్‌లు, స్పెక్ట్రమ్, ఇంటర్నెట్ వేగానికే పరిమితం కాలేదని, సుపరిపాలన, ప్రభుత్వ సేవలను ప్రజలకు మిగతా 2 లో

ప్రజాస్వామ్యాన్ని హత్య చేసేందుకు

కుట్ర పన్నుతున్నారు

మూడోరోజు మొదలైన నిరసనలు.. రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు

"300 మంది ఎంపీలం ప్రశాంతంగా ఆందోళన చేయాలనుకుంటున్నాం నిరసనల వేళ.. జ్ఞానేశ్ కుమార్ నియామకంపై సుప్రీంలో పిటిషన్ మొదటి రోజు మమ్మల్ని ఎన్నికల సంఘం వద్దకు వెళ్లకుండా ఆపారు



ఢిల్లీ: ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్ చేస్తూ.. దేశ రాజధాని దిల్లీలో కాంగ్రెస్ సహా మిగతా 2 లో



అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ..

పెండింగ్ అంశాలపై వినతి

ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ

- దక్షిణాది జోనల్ కౌన్సిల్ సమావేశం అంశాలపై ప్రస్తావన
- గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై ప్రత్యేకంగా విజ్ఞప్తి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలకమైన పెండింగ్ అంశాలపై ఈ భేటీలో చర్చించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు, రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన విషయాలపై కేంద్రం దృష్టి సారించాలని కోరుతున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా గోదావరి-కావేరి నదుల అనుసంధానం ప్రాజెక్టుపై చర్చ జరిగినట్లు తెలిసింది. ఇటీవల జరిగిన దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చిన విషయాన్ని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ బృహత్తర ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అమిత్ షాను ఆయన విజ్ఞప్తి చేశారు. జోనల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించిన ఇతర అంశాల పురోగతిపై కూడా ఈ సందర్భంగా సమీక్ష జరిపినట్లు సమాచారం. రాష్ట్ర విభజన హామీలతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పెండింగ్ అంశాలను పరిష్కరించడంలో కేంద్రం సహకరించాలని చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది.

అమరజీవి జలధారకు

నిధులు ఇవ్వాలి

ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ.. పోలవరం, జలధారపై కీలక చర్చ



- ఢిల్లీ పర్యటనలో బిజీగా గడుపుతున్న చంద్రబాబు
- కీలక ప్రాజెక్టుల పురోగతిని సీఆర్ పాటిల్‌కు వివరించిన చంద్రబాబు
- రాష్ట్రంలోని 95 లక్షల గ్రామీణ కుటుంబాలకు గాను ఇప్పటికే 62 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్ష

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కాసేపటి క్రితం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు.

స్థానిక ఎన్నికల్లో వైసీపీని అడ్డుకునేందుకు కుట్ర జరుగుతోంది: అంబటి రాంబాబు

- వైసీపీ అభ్యర్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా అధికారులపై ఒత్తిడి చేస్తున్నారన్న అంబటి
- సీఎం, మంత్రి లోకేశ్ ఆదేశాలతోనే ఇదంతా జరుగుతోందని ఆరోపణ
- నామినేషన్లు తిరస్కరిస్తే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరిక

‘బిల్డ్ ఏపీ’ నినాదంతో ముందుకు వెళుతున్నాం

అమరావతి: ‘బిల్డ్ ఏపీ’ నినాదంతో ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి కల్పనలో దేశంలోనే అగ్రగామి గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఢిల్లీ వేదికగా జరిగిన భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) భాగస్వామ్య సదస్సు-2026 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, భవిష్యత్ కార్యాచరణను పారిశ్రామికవేత్తలకు వివరించారు. గత 28 నెలల్లో రాష్ట్రానికి రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించగలిగామని చంద్రబాబు తెలిపారు. కేవలం అవగాహన ఒప్పందాల (ఎంవోయూ)కే పరిమితం కాకుండా, వాటిని వాస్తవ పెట్టుబడులుగా మార్చేందుకు పటిష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని చెప్పారు. గూగుల్ 1 గిగావాట్ డేటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న ఎస్క్రో ఖాతాను నవంబరు 12, 13 తేదీల్లో ప్రారంభిస్తామని ప్రకటించారు. పెట్టుబడులకు అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని రద్దు చేశామని, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పరిశ్రమలకు అన్ని అనుమతులు వేగంగా అందిస్తున్నామని తెలిపారు.

వివిధ రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలు

నదుల అనుసంధానం ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నీటి కొరత తీర్చవచ్చని చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా, రాష్ట్రాన్ని సౌత్‌ఈస్ట్ ఏషియాకు గేట్‌వేగా మార్చడమే ధ్యేయమన్నారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 110 గిగావాట్లకు ఒప్పందాలు కుదిరాయని, ప్రత్యేక ట్రాన్స్‌మిషన్ కారిడార్ ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. దుగరాజపట్నం, మచిలీపట్నంలో షిప్ బిల్డింగ్ కేంద్రాలు, తిరుపతి, కొప్పర్తిలలో ఎలక్ట్రానిక్స్, డ్రోన్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పాలనలో ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని, అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభమవుతాయని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారం అభినందనీయమని, పోలవరం, అమరావతి నిర్మాణానికి అండగా నిలుస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

భారత ప్రగతిలో ఏపీది కీలక పాత్ర: పీయూష్ గోయల్

ఈ కార్యక్రమంలో మాట్లాడిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, భారత అభివృద్ధి ప్రస్థానంలో ఆంధ్రప్రదేశ్‌ది చారిత్రక పాత్ర అని కొనియాడారు. శాతవాహనుల కాలం నుంచే ఆంధ్ర ప్రాంతం నౌకా వాణిజ్యానికి ప్రసిద్ధి అని గుర్తుచేశారు. విజనరీ నేత చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకెళుతోందని ప్రశంసించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు “టీమ్ ఇండియా”గా కలిసి పనిచేస్తున్నాయని, కేంద్రం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఏపీ భారీ పెట్టుబడులను ఆకర్షిస్తోందని అన్నారు. ‘ఆత్మనిర్భరత, ఆత్మవిశ్వాస్, ఆత్మరక్ష’ అనే విధానాలతో దేశం ముందుకు సాగుతోందని, వికసిత్ భారత్ లక్ష్య సాధనలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐఐ డీజీ చంద్రజిత్ బెనర్జీ, అధ్యక్షుడు ముకుంద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తులు కాదు, వ్యవస్థే ముఖ్యం
ఐటీడీపీకి నారా లోకేశ్ దిశానిర్దేశం

అమరావతి: వ్యక్తులు కాదు, వ్యవస్థే ప్రధానమనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ఐటీ వింగ్ (ఐటీడీపీ) పనిచేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, ప్రతిపక్ష వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఐటీడీపీ విభాగంపై నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీకి, ప్రభుత్వానికి మధ్య ఐటీడీపీ ఒక వారధిగా నిలవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజలకు వివరిస్తూనే, సోషల్ మీడియాలో ప్రత్యర్థులు చేసే అసత్య ప్రచారాలను ఆధారాలతో సహా తిప్పికొట్టాలని స్పష్టం చేశారు. ఐటీడీపీ కమిటీల నియామక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని లోకేశ్ ఆదేశించారు. విభాగంలోని ప్రతి సభ్యుడిని ‘మై టీడీపీ యాప్’తో అనుసంధానించాలని స్పష్టం చేశారు. పార్టీలోని ఇతర విభాగాలతో సమన్వయం చేసుకుంటూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఐటీడీపీ మరింత పటిష్ఠంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ముఖ్యనేత చింతకాయల విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

డిజిటల్ మౌలిక సదుపాయాల్లో
ఇండియా నెంబర్1: చంద్రబాబు

దిల్లీ: డిజిటల్ మౌలిక సదుపాయాల విషయంలో ఇండియా నంబర్ 1గా ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. భారత్‌లో సింగిల్ పవర్ గ్రిడ్ ఉందని, అమెరికాలో కూడా ఇది లేదని చెప్పారు. రోడ్ గ్రిడ్ విషయంలో భారత్ రెండో స్థానంలో ఉన్నట్లు చెప్పారు. విశాఖలో నవంబర్‌లో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు సన్నాహకంగా దిల్లీలో ఏర్పాటు చేసిన సీఐఐ సదస్సులో చంద్రబాబు మాట్లాడారు. సీఐఐతో మూడు దశాబ్దాలుగా అనుబంధం ఉన్నట్లు గుర్తు చేశారు. “1895లో సీఐఐ కోల్‌కతాలో ఏర్పాటైంది. 1996 ప్రాంతంలో నేను సీఐఐని ప్రమోట్ చేశాను. 1990లో వచ్చిన ఐటీ విప్లవాన్ని నేను అందిపుచ్చుకున్నా. ఐటీ కేంద్రంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా. నేను తీసుకున్న చర్యల వల్ల ఇప్పుడు తెలంగాణ తలసరి ఆదాయంలో నంబర్1గా ఉంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. పెట్టుబడిదారులు అనుమతి కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేదు. అంతా ఆన్‌లైన్‌లోనే. రియల్ టైమ్‌లో పరిష్కరించేలా చర్యలు చేపట్టాం. ఏపీలో డిజిటల్ హబ్, డేటా సెంటర్లు వస్తున్నాయి. ఇటీవలే రాయలసీమ ప్రాంతంలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టును ప్రారంభించాం. రాష్ట్రంలో సముద్ర తీరాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రచిస్తున్నాం. ప్రతి 50 కి.మీ.కు పోర్టు లేదా ఫిషింగ్ హార్బర్ ఉండేలా ప్లాన్ చేస్తున్నాం. పోర్టుల అనుసంధానానికి, కారిడార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేశాం. పుట్టపర్తిలో డిఫెన్స్, ఏరోస్పేస్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాం. అతిపెద్ద రక్షణ తయారీ కేంద్రానికి రాష్ట్రంలో అడుగులు పడ్డాయి. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా రంగాల్లో రాష్ట్రం నుంచి ఎగుమతులకు చర్యలు చేపట్టాం. పరిపాలనలో సాంకేతికత, కృత్రిమ మేధస్సు జోడించి సేవలు వేగవంతం చేశాం. రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీతో సేవల వేగవంతానికి చర్యలు చేపట్టాం. దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ప్రారంభానికి చర్యలు ప్రారంభించాం. అమరావతిని గ్లోబల్ టెక్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నాం” అని తెలిపారు.

హైదరాబాద్‌లో ఇండియా కూటమి ‘సేవ్ డెమోక్రసీ’
ర్యాలీలో ఉద్రిక్తత.. పలువురు నేతల అరెస్ట్

హైదరాబాద్: ‘సేవ్ డెమోక్రసీ’ పేరుతో ఇండీ కూటమి హైదరాబాద్‌లో నిర్వహించిన ‘ఛలో లోక్‌భవన్’ కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి లోక్‌భవన్ వరకు కూటమి నేతలు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అజారుద్దీన్, శ్రీధర్‌బాబు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. లోక్‌భవన్ వద్దకు ర్యాలీ చేరుకున్న సమయంలో పోలీసులు భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి నేతలను ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, కూటమి నేతలకు మధ్య వాగ్వాదం జరిగింది. కొంతసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, వేం నరేందర్‌రెడ్డి తదితరులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని డీసీఎంలో తరలించారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై ఇండియా కూటమి అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ‘సేవ్ డెమోక్రసీ’ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. అక్టోబర్ 2 నుంచి 8 వరకు నిరసనలు చేపట్టాలని కూటమి గతంలో కార్యాచరణ రూపొందించింది. మరోవైపు ఢిల్లీలోనూ ఇండియా కూటమి తదుపరి కార్యాచరణపై దృష్టి పెట్టింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గురువారం ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో కూటమి నేతలకు విందు సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో మరో నిరసన చేపట్టే అవకాశం ఉందని సమాచారం.

జూనియర్ ఎన్టీఆర్ అభిమానులపై
సీపీ సజ్జనార్ ఆగ్రహం.. కారణమిదే!

హైదరాబాద్: జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల తీరుపై పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తన ఫొటోను మార్ఫింగ్ చేసి, ఒక ఫేక్ చిత్రాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ విషయాన్ని నేరుగా నటుడు జూనియర్ ఎన్టీఆర్ దృష్టికి తీసుకెళ్తూ ఆయన అధికారిక ‘ఎక్స్’ ఖాతాను ట్యాగ్ చేయడం గమనార్హం. ఇటీవల ‘చుట్టమల్లే’ పాట వివాదానికి సంబంధించి ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ‘సౌత్ డిజిటల్ మీడియా’ అనే ఎక్స్ ఖాతాలో ఒక పోస్ట్ ప్రత్యక్షమైంది. దీనికి జత చేసిన ఫొటోలో, ఒక వ్యక్తికి ముసుగు వేసి ఉండగా, ఆయన పక్కన పోలీసులు, కొందరు ఎన్టీఆర్ అభిమానులు ఉన్నట్లు కనిపించింది. ఈ ఫొటోలో కమిషనర్ సజ్జనార్ చిత్రం కూడా ఉంది. ఇది కొద్దిసేపట్లోనే వైరల్ కావడంతో సజ్జనార్ స్పందించారు. వైరల్ అవుతున్న ఆ ఫొటో నిజమైనది కాదని, అది పూర్తిగా ఏఐతో సృష్టించిన డీప్‌ఫేక్ చిత్రమని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి ఫేక్ కంటెంట్‌ను చూసి మోసపోవద్దని, వాస్తవాలను నిర్ధారించుకోకుండా ఫార్వర్డ్ చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్‌లో కనిపించే ప్రతీదాన్ని గుడ్డిగా నమ్మవద్దని సూచించారు. ఈ ఫేక్ ఫొటోను కొందరు ఎన్టీఆర్ అభిమానులే ప్రచారంలోకి తెచ్చినట్లు గుర్తించిన సజ్జనార్.. “మీ అభిమానుల్లో కొందరు నా ఫొటోను ఈ విధంగా దుర్వినియోగం చేస్తున్న అంశాన్ని దయచేసి గమనించండి” అంటూ జూనియర్ ఎన్టీఆర్‌ను ట్యాగ్ చేస్తూ కోరారు. సైబర్ నేరాలు, డీప్‌ఫేక్‌లపై నిరంతరం ప్రజలను అప్రమత్తం చేసే సజ్జనార్ స్వయంగా ఇలాంటి ఫేక్ ప్రచారానికి గురికావడం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. ఏఐని ఆయుధంగా వాడుతూ తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ప్రధాని మోదీ కనుసన్నల్లో ఈసీ అధికారులు పని చేస్తున్నారు

న్యూఢిల్లీ: దేశంలో పౌరుల ఓటు హక్కును హరించేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ కుట్ర పన్నుతోందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీ కనుసన్నల్లోనే ఎన్నికల సంఘం అధికారులు పనిచేస్తున్నా రని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో తప్పు లు చేసిన వారిని వదిలేసి, ఆ తప్పు లను సరిదిద్దాలని డిమాండ్ చేసిన రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, మల్లి కార్జున ఖర్గేలతో పాటు ఇండియా కూటమి నేతలను అరెస్టు చేయడం ప్రజా స్వామ్యాన్ని అపహా స్యం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాహుల్, ప్రియాంకలపై పోలీసుల దాడి మోదీ, అమిత్ షాల అసహ నానికి నిదర్శన మని విమర్శించారు. దేశంలో ప్రతిపక్ష నేతలపై ఇలాంటి దాడులు జరగ డం ప్రజాస్వామ్యానికి చీకటి రోజని అభి వర్ణి ంచారు. ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్‌చేస్తూ.. జంతర్‌మంతర్ వద్దకు బయలుదేరిన రాహుల్, ప్రియాంక తదితరు లను పోలీసులు అరెస్టు చేసి బారఖంబా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి.. కేరళ సీఎం వీడీ సతీషన్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలతో కలిసి వారిని కలిసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీ, ఖర్గేల అరెస్టు దారుణమని మండిపడ్డారు.

ప్రజలను రెండు వర్గాలుగా విభజించే యత్నం

దేశ ప్రజలను రెండు వర్గాలుగా విభజించేందుకు కేంద్రం ప్రమాదకర క్రీడకు తెరలేపిందని సీఎం విమర్శించారు. ఓటు హక్కు ఉన్నవారు, ఓటు హక్కు లేని పౌరులుగా దేశాన్ని విడగొడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఆదేశాల మేరకే సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ వ్యవహరి స్తున్నారని, ఆయన తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

‘సైమన్ గో బ్యాక్’ తరహాలోనే

నాడు స్వాతంత్ర్య పోరాటంలో ‘సైమన్ గో బ్యాక్’ ఉద్యమం ఏవిధంగా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిందో, నేడు జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ చేస్తున్న ఈ ఆందోళన కూడా భవిష్యత్తులో నరేంద్ర మోదీని అధికారంలో నుంచి దించడానికి దారితీస్తుందని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్‌ను వాడుకుని ఓట్లను తొలగించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఈ అప్రజాస్వామిక విధా నాలపై దీర్ఘకాలిక కార్యాచరణతో పోరాడతా మని, ప్రజలందరినీ ఏకం చేసి ఈ కుట్ర లను మూకుమ్మడిగా తిప్పికొడతామన్నారు.

మొబైల్ ఫోన్ ఇప్పుడు
సుపరిపాలనకు సాధనం: ప్రధాని మోదీ

ఢిల్లీ: భారత టెలికాం రంగం కేవలం నెట్‌వర్క్‌లు, స్పెక్ట్రమ్, ఇంటర్నెట్ వేగానికే పరిమితం కాలేదని, సుపరిపాలన, ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడంలో మొబైల్ కనెక్టివిటీ ఒక కీలక శక్తిగా ఆవిర్భవించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. నేడు ఢిల్లీలో ప్రారంభమైన 10వ ‘ఇండియా మొబైల్ కాంగ్రెస్’ (ఐఎంసీ) 2026 సదస్సును ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గత దశాబ్ద కాలంలో మొబైల్ ఫోన్లు సాధారణ కమ్యూనికేషన్ పరికరాల స్థాయి నుంచి సుపరిపాలనను అందించే ముఖ్యమైన సాధనాలుగా రూపాంతరం చెందాయని అన్నారు. ‘మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు ఒక సాధనంగా మారింది’ అని ఆయన పేర్కొన్నారు. భారత టెలికాం ప్రస్థానంలో ఇండియా మొబైల్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని ప్రధాని గుర్తుచేశారు. “2022లో ఇదే వేదికపై దేశంలో 5జీ సేవలను ప్రారంభించాం. 2023 నాటికి 5జీని దేశవ్యాప్తంగా విస్తరింపజేయడంలో ముందడుగు వేశాం. ఈ రోజు దేశంలోని ప్రతి జిల్లాకు 5జీ కనెక్టివిటీ చేరింది. ప్రస్తుతం దేశంలో 5.5 లక్షలకు పైగా 5జీ బేస్ స్టేషన్లు పనిచేస్తున్నాయి. 2022తో పోలిస్తే మొబైల్ ఇంటర్నెట్ వేగం 10 రెట్లు పెరిగింది” అని ప్రధాని వివరించారు. ఒక దశాబ్దం క్రితం దేశంలో ‘డిజిటల్ విభజన’ ఒక పెద్ద సవాలుగా ఉండేదని, కొత్త సాంకేతికత కొందరికే దక్కేదని మోదీ గుర్తుచేశారు. ఈ సమస్యను అధిగమించేందుకే ‘డిజిటల్ ఇండియా’ కార్యక్రమాన్ని ప్రారంభించామని, మొబైల్ ఫోన్‌ను కేంద్రంగా చేసుకుని డిజిటల్ సేవలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తెచ్చామని వివరించారు. భారతీయులకు టెలికాం అంటే కేవలం సాంకేతికత మాత్రమే కాదని, అంతకు మించి అని ఆయన అన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో భారత డిజిటల్ వ్యవస్థ ప్రాముఖ్యతను ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో కార్యకలాపాలు స్తంభించిపోయినప్పుడు కూడా, మన దేశంలో కార్యాలయాలు, బ్యాంకులు, విద్యా సంస్థలు డిజిటల్ మౌలిక సదుపాయాల వల్లే నిరంతరాయంగా పనిచేయగలిగాయని గుర్తుచేశారు. ఈ ఏడాది ఐఎంసీ థీమ్ ‘సరిహద్దులు లేని విస్తరణ’ అని, ఇది భారత టెలికాం, డిజిటల్ మౌలిక సదుపాయాల ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుందని మోదీ అన్నారు. అక్టోబర్ 7 నుంచి 10 వరకు జరగనున్న ఈ సదస్సును టెలికమ్యూనికేషన్స్ విభాగం, సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఓఏఐ) సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన దేశ, విదేశీ టెలికాం ఆపరేటర్లు, పరిశ్రమల అధిపతులు, నిపుణులు, స్టార్టప్ ప్రతినిధులకు ప్రధాని స్వాగతం పలికారు.

రైతులకు బేడీలా?
కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఆగ్రహం

హైదరాబాద్: పంటలు కాపాడుకునేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయాలని ఆందోళన చేసిన రైతులపై పోలీసులు కేసులు నమోదు చేశారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా మండిపడ్డారు. ఇది ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని, అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. ఈ మేరకు ఆయన ‘ఎక్స్’ ఖాతా వేదికగా స్పందించారు. “కళ్ల ముందే ఎండుతున్న పంటలకు నీరివ్వమని అడిగిన రైతులపై కేసులు పెట్టడం సిగ్గుచేటు. రేవంత్ రెడ్డి పాలనలో రైతుల చేతులకు బేడీలు వేయడం, పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టడం పరిపాటిగా మారింది” అని హరీశ్ రావు విమర్శించారు. వారి చేతగానితనం వల్ల పంటలకు నీరందకపోతే, కడుపు మండి నిలదీసిన రైతులపై అక్రమ కేసులు బనాయిస్తారా? అని ప్రశ్నించారు. కృష్ణాలో నీటి ప్రవాహాలు ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయకుండా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించి, ఇప్పుడు రైతులను శిక్షిస్తున్నారని ఆరోపించారు. “ఇది ప్రజా పాలన కాదు. ప్రజా పీడన. తప్పు ప్రభుత్వం చేస్తే శిక్ష రైతులు అనుభవించాలా?” అని హరీశ్ రావు నిలదీశారు. రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

తెలంగాణలో మండుతున్న ఎండలు..
పలుచోట్ల 37 డిగ్రీల ఉష్ణోగ్రత

హైదరాబాద్: తెలంగాణలో ఎండల తీవ్రత మళ్లీ పెరుగుతోంది. నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రక్రియ ప్రారంభం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. పగటిపూట ఎండ ప్రతాపం, రాత్రివేళల్లో ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గురువారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో గరిష్ఠంగా 37 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డు కాగా, భద్రాచలం, మహబూబ్‌నగర్‌లలో 36.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 35 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. రుతుపవనాల నిష్క్రమణ ప్రభావం వల్లే వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకున్నాయని అధికారులు స్పష్టం చేశారు. రాష్ట్రం నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. గురువారం ఉత్తర, మధ్య తెలంగాణ ప్రాంతాల నుంచి రుతుపవనాలు వెనుదిరిగాయని, శుక్రవారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఇవి పూర్తిగా నిష్క్రమిస్తాయని అధికారులు వివరించారు. దీని ప్రభావంతో రానున్న కొద్దిరోజుల పాటు ఎండల తీవ్రత కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

అమరజీవి జలధారకు నిధులు ఇవ్వాలి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కాసేపటి క్రితం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని కీలక జల ప్రాజెక్టుల పురోగతిని, నిధుల అవసరాన్ని ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. ముఖ్యంగా పోలవరం, జల్ జీవన్ మిషన్‌కు సంబంధించిన అంశాలపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలో రూ.30,000 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ‘జల్ జీవన్ మిషన్ – అమరజీవి జలధార’ పథకం వివరాలను చంద్రబాబు కేంద్ర మంత్రికి తెలిపారు. రాష్ట్రంలోని 95 లక్షల గ్రామీణ కుటుంబాలకు గాను ఇప్పటికే 62 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని, ఈ కొత్త పథకం ద్వారా మరో 27 లక్షల కుటుంబాలకు నీటి కనెక్షన్లు అందించడమే లక్ష్యమని వివరించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు నిధులను సకాలంలో విడుదల చేయాలని కోరారు. అనంతరం పోలవరం ప్రాజెక్టు పురోగతిపై కూడా ఇరువురు నేతలు సమీక్షించారు. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేయాలనే లక్ష్యంతో పనులు వేగంగా సాగుతున్నాయని చంద్రబాబు తెలిపారు. ప్రాజెక్టుకు నిధుల కొరత లేకుండా కేంద్రం పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు, దక్షిణాది రాష్ట్రాల్లోని ఐదు నదుల అనుసంధానం అంశంపై కూడా చర్చించినట్లు సమాచారం. రెండు రోజుల పర్యటన నిమిత్తం చంద్రబాబు ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు.

బాలీవుడ్‌లో విషాదం..
ప్రముఖ నటుడు నానా పటేకర్ కన్నుమూత



హైదరాబాద్: భారతీయ సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విలక్షణ నటనకు చిరునామాగా నిలిచిన ప్రముఖ నటుడు నానా పటేకర్ (75) గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. గోవాలోని తన నివాసంలో ఆయనకు తీవ్రమైన గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో తెల్లవారుజామున 5:20 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచినట్లు ఆసుపత్రి వర్గాలు ధ్రువీకరించాయి. ఆసుపత్రికి తీసుకొచ్చిన తర్వాత దాదాపు 45 నిమిషాల పాటు వైద్యులు ఆయనను బతికించేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, అయినప్పటికీ వారి ప్రయత్నాలు ఫలించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆయన మరణవార్తతో చిత్ర పరిశ్రమ దిగ్భ్రాంతికి గురైంది. 1978లో ‘గమన్’ చిత్రంతో బాలీవుడ్‌లో అడుగుపెట్టిన నానా పటేకర్, తన విలక్షణమైన నటన, డైలాగ్ డెలివరీతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ‘పరిందా’, ‘అబ్ తక్ ఛప్పన్’, ‘యశ్వంత్’, ‘వజూద్’ వంటి చిత్రాలతో ఆయన నటనకు దేశవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా 2000 తర్వాత ‘శక్తి: ది పవర్’, ‘అపహరణ్’, ‘టాక్సీ నెం 9211’ వంటి సినిమాల్లో ఆయన నటన విమర్శకుల మన్ననలు పొందింది. ఒకవైపు సీరియస్ పాత్రలతో అలరిస్తూనే, మరోవైపు కామెడీతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు.

ప్రజా న్యూస్ నెట్‌వర్క్
నిజం.. సమాజం.. ప్రజా కోసం.. తెలుగు దినపత్రిక

రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా సంగారెడ్డి లో జగ్గారెడ్డి, నిర్మల దీక్ష

కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసి వేణుగోపాల్ చేపట్టిన పోరాటానికి మద్దతుగా దీక్షకు నిర్ణయం

సంగారెడ్డిలోని ఓల్డ్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ కార్యకర్తలతో జగ్గారెడ్డి, నిర్మల సంఘీభావ దీక్ష

రాత్రి 10 గంటల నుండి దీక్ష ను ప్రారంభించిన జగ్గారెడ్డి, నిర్మల

దేశ ప్రజల ఓటు హక్కు కోసం రాహుల్ గాంధీ యుద్ధం చేస్తున్నారు

రాహుల్ గాంధీ పోరాటం కొనసాగినంత కాలం మా దీక్ష కొనసాగుతుంది: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్

(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 8 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

దేశ ప్రజల ఓటు హక్కును, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించేందుకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఆయన సతీమణి నిర్మల జగ్గారెడ్డి సంగారెడ్డి ఓల్డ్ బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి దీక్ష చేపట్టారు.

ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ వ్యవహారశైలిపై తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ బలపడిన రాష్ట్రాల్లో ఎన్నికల వ్యవస్థను తమకు అనుకూలంగా మార్చుకుని అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ సహకారంతోనే బీజేపీ మూడుసార్లు కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని, ఈ అంశంపై రాహుల్ గాంధీ అనేక సందర్భాల్లో ప్రశ్నలు లేవనెత్తారని పేర్కొన్నారు.“ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ రాజకీయ పోరాటం కాదు.. దేశ ప్రజల ఓటు హక్కును కాపాడే రాజకీయ యుద్ధం. దేశ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ రోడ్డుపై కూర్చొని పోరాడుతున్నారు” అని జగ్గారెడ్డి అన్నారు. SIR ప్రక్రియలోనూ ఎన్నికల కమిషన్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించిన ఆయన, ఓటర్ల జాబితాల విషయంలో తలెత్తుతున్న వివాదాలపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందన్నారు. దేశ ప్రజల ఓటు హక్కును దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ చేస్తున్న ఆరోపణలను ప్రస్తావించారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాహుల్ గాంధీ చేస్తున్న ఉద్యమానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని జగ్గారెడ్డి తెలిపారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ప్రతిపక్ష నేతలను పోలీసులు అడ్డుకోవడం, అదుపులోకి తీసుకోవడాన్ని ఆయన ఖండించారు.“రాహుల్ గాంధీ పోరాటం చేసినన్ని రోజులు సంగారెడ్డిలో మేము కూడా దీక్ష కొనసాగిస్తాం. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌కు మద్దతుగా మా పోరాటం కొనసాగుతుంది” అని స్పష్టం చేశారు.దేశంలో స్వతంత్ర ఎన్నికల వ్యవస్థకు పునాదులు పడిన కాలం నుంచి నెహ్రూగాంధీ కుటుంబం ప్రజాస్వామ్య వ్యవస్థల పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చిందని జగ్గారెడ్డి పేర్కొన్నారు. మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు కోల్పోయారని, సోనియా గాంధీ సుదీర్ఘకాలం ప్రజా జీవితంలో సేవలందించారని గుర్తుచేశారు.“త్యాగాల చరిత్ర ఉన్న కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీ ఇప్పుడు దేశ ప్రజల ఓటు హక్కు కోసం పోరాడుతున్నారు. ఆయన పోరాటానికి ప్రజలంతా స్వచ్ఛందంగా మద్దతుగా నిలవాలి” అని జగ్గారెడ్డి పిలుపునిచ్చారు.దీక్షలో నిర్మల జగ్గారెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని రాహుల్ గాంధీ చేపట్టిన ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు.



అందోల్‌లో అందుబాటులోకి రానున్న అతిపెద్ద ప్రభుత్వ నర్సింగ్ కళాశాల

“ప్రజా న్యూస్ అక్టోబర్ 08 అందోల్ ప్రతినిధి (మహమ్మద్ అభేద్)

జోగిపేట పరిధిలో నిర్మితమైన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రారంభానికి రంగం సిద్ధమైంది. దాదాపు రూ.34 కోట్ల వ్యయంతో చేపట్టిన కళాశాల, హాస్టల్ భవనాల నిర్మాణం చివరి దశకు చేరుకుంది. అక్టోబర్ చివరి వారంలో లేదా నవంబర్ నెలలో ప్రారంభోత్సవం జరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

ఇప్పటి వరకు నర్సింగ్ కోర్సుల కోసం ఇతర జిల్లాలు, పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇకపై ఆ ఇబ్బంది తప్పుతుందని స్థానికులు అంటున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంటి సమీపంలోనే ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య దొరుకుతుంది. అంతేకాదు, కళాశాల ఆవరణలోనే హాస్టల్ సౌకర్యం ఉండటంతో దూరం నుంచి వచ్చే విద్యార్థులకు వసతి సమస్య ఉండదు.

రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవతో అందోల్ నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం పెరిగిందని, అందులో భాగంగానే ఈ కళాశాల రూపుదిద్దుకుందని పలువురు పేర్కొంటున్నారు. ఇక్కడ చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో సేవలందించే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం విద్యుత్ సరఫరా, తాగునీటి సౌకర్యం, చుట్టుపక్కల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ప్రారంభోత్సవం నాటికి అన్ని పనులు పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులు పర్యవేక్షణ చేపట్టారు. కళాశాల అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత యువతకు విద్యతో పాటు ఉపాధికి కూడా కొత్త బాటలు పడతాయని, ఈ పరిణామంపై స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కలిసిన ప్రజలు....



కుత్బుల్లాపూర్. అక్టోబర్.8 ప్రజా న్యూస్ నెట్వర్క్ ..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,

కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు..

చేనేత సంఘం మేనేజర్‌పై చర్యలు

- నేతన్న సేవ పథకంలో అవకతవకలపై ఫిర్యాదులు..

- గోరు వీర నాగేశ్వరరావును విధుల నుంచి తొలగించిన అధికారులు



పాయకరావుపేట, అక్టోబర్ 8 ప్రజా న్యూస్ నెట్వర్క్:

పాయకరావుపేట చేనేత కార్మికుల వర్తక సంఘం మేనేజర్ గోరు వీర నాగేశ్వరరావుపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు చర్యలు తీసుకున్నారు. నేతన్న సేవ పథకంలో అర్హులకు బదులుగా అనర్హులకు పథకం వర్తించేలా చేశారని, ఇందుకు బంధువులు, తమకు కావాల్సిన వారి నుంచి లంచాలు తీసుకున్నారని చేనేత కార్మికులు ఆరోపించారు. అదేవిధంగా చేనేత కార్మికుల వర్తక సంఘానికి చెందిన కమ్యూనిటీ హాలును ఫంక్షన్ హాల్‌గా మార్చి అద్దెకు ఇవ్వడంతో పాటు డయింగ్ షెడ్, మరో షెడ్‌ను ప్రింటింగ్ ప్రెస్‌కు అద్దెకు ఇచ్చినట్లు తెలిపారు. వీటి ద్వారా వచ్చిన అద్దె మొత్తంలో గత పదేళ్లలో రూ.1.65 కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు. ఈ విషయాలపై పాయకరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, హోమ్ మంత్రి అనితను చేనేత కార్మికులు కలిసి లిఖితపూర్వకంగా, స్వయంగా తమ సమస్యలను వివరించారు. దీనిపై స్పందించిన హోమ్ మంత్రి అనిత చేనేత అధికారులతో తగిన విచారణ జరిపించాలని ఆదేశించారు. హోమ్ మంత్రి ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా చేనేత వృత్తికి సంబంధించిన ఏడీఓ యశ్వంత్ బుధవారం, 7-10-26న సాయంత్రం 7.30 గంటలకు పాయకరావుపేట చేనేత కార్మికుల వర్తక సంఘం వద్దకు వచ్చి గోరు వీర నాగేశ్వరరావును విధుల నుంచి తొలగించారు. తమ ఫిర్యాదులపై స్పందించి న్యాయం చేశారంటూ చేనేత కార్మికులు హోమ్ మంత్రి అనిత చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బళ్ళ దొంగబాబు, జెట్ల త్రిమూర్తులు, కలెపు వీరభద్ర రావు, కలెపు నూకరాజు, కలెపు రాజుబాబు, అక్కుల నానీబాబు, యర్ర నరేష్, బళ్ళ శివ శంకర్, బీరక మంగ, కలెపు కుమారి, రొబ్బి సుబ్రహ్మణ్యం, గంపల రాజు తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

బొడ్రాయి పుష్కర ఆహ్వాన కడపత్రం విడుదల

ఇ నెల 23 తేదీ నుండి 25 తేదీ వరకు పూజ కార్యక్రమాలు

25 వ తేదీ న బోనాల సమర్పణ



ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 8 (ప్రజా న్యూస్ నెట్ వర్క్) :

ఉప్పల్ లో బొడ్రాయి స్థాపన 12 వ పురస్కరించుకుని ఉప్పల్ వాసులందిరి సహాయ సహకారాలతో 12 వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని బొడ్రాయి కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఉత్సవాలల్లో భాగంగా ప్రత్యేక పూజలు, హోమాలు మరియు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు , ఘనంగా నిర్వహించే బొడ్రాయి ఉత్సవాలకు ఉప్పల్ ప్రజలంతా కుటుంబ సమేతంగా పూజా , హోమాలలో పాల్గొని శివ పార్వతి స్వరూప బొడ్రాయి (నాభిషిల) కృపకటక్షాలు పాత్రులు కాగలరని ఉప్పల్ ప్రజలందరినీ బొడ్రాయి కమిటీ సభ్యులు ఆహ్వానింపచేశారు.ఆహ్వాన కడపత్రం ఉప్పల్ బొడ్రాయి వద్ద విడుదల చేశారు ఇ కార్యక్రమంలో బొడ్రాయి కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు బొడ్రాయి కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా కలిసి బొడ్రాయి మహోత్సవ క్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 8 : (ప్రజా న్యూస్ నెట్‌వర్క్) రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కాప్రా మున్సిపల్ ఆఫీస్ (కాప్రా సర్కిల్ ఆఫీస్)లో డీసీ నిత్యానంద ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యమైన సన్నాహక సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.డిప్యూటీ కమిషనర్ అధ్యక్షతన జరగగ ఈ సందర్భంగా రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన సన్నాహకాలు, క్షేత్రస్థాయి సమన్వయం, ఓటర్లతో సంప్రదింపులు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై నాయకులతో చర్చించారు.గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, వారి సమస్యలు మరియు అభిప్రాయాలను తెలుసుకుని సంబంధిత అంశాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ సమావేశంలో అన్ని స్థాయిల పార్టీ నేతలు పాల్గొని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహకాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

అభివృద్ధి పనులతో సమస్యల పరిష్కారం

ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 8 :

(ప్రజా న్యూస్ నెట్‌వర్క్) : అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయిస్తూ పనులను చేపడుతున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.కాప్రా సర్కిల్ పరిధిలోని సాకేత్ ఎక్స్ టెన్షన్ లో డ్రైనేజీ పనులకు రూ.6.92 లక్షల నిధులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మంజూరు చేయించారు. గురువారం సాకేత్ ఎక్స్ టెన్షన్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులకు పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరు పత్రాలను అందజేశారు.అదే విధంగా వంపుగూడలోని రెడ్డి కాలనీలోనూ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు రూ.22.56 లక్షల నిధులను సైతం పరమేశ్వర్ రెడ్డి మంజూరు చేయించారు. రెడ్డి కాలనీ అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను పరమేశ్వర్ రెడ్డి అంద చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,డివిజన్ అధ్యక్షులు శ్రీహరి, టిల్లు యాదవ్ గారు, ప్రభు గౌడ్,ప్రకాష్ రెడ్డి,సీనియర్ నాయకులు నాగ శేషు , దాండ్ల మురళి , నాగరాజు , మల్లారెడ్డి , బాబురావు , విటల్ నాయక్ , శ్రీకాంత్ గౌడ్, మరియు ఇతరులు పాల్గొన్నారు

నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 8 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్

నియోజకవర్గంలోని పెండింగ్ అభివృద్ధి పనులు, రైతుల విద్యుత్ సమస్యలు, తాగునీటి ఇబ్బందులపై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి చర్చించారు.

రైతులకు కనీసం 8 గంటల విద్యుత్ సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని, తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చి కొరత ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని కోరారు. అలాగే అవసరమైన ప్రాంతాల్లో అంబేద్కర్ భవనాలు, అత్యవసర గ్రామాల్లో బోర్‌వెల్స్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే విజ్ఞప్తిపై స్పందించిన కలెక్టర్ రూ.21.50 లక్షల వ్యయంతో అత్యవసర గ్రామాల్లో బోర్‌వెల్స్ మంజూరు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ సమావేశంలో ధనపు కలెక్టర్ పాండు, మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతు విలవిల


పెట్టుబడి కూడా రాక అన్నదాత కుదేలు



ప్రజా న్యూస్ అక్టోబర్ 08 అందోల్ ప్రతినిధి (మహమ్మద్ అభేద్)

అందోల్ మండలంలో వర్షాలు సరిగా కురవకపోవడంతో పంటలు ఆశించిన స్థాయిలో దిగుబడి ఇవ్వడం లేదు. పత్తి సహా ఇతర పంటలు సాగు చేసిన రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చుల కోసం వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టినా, కనీసం పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అవసరమైన సమయంలో వర్షాలు కురవకపోవడంతో మొక్కల ఎదుగుదల దెబ్బతిందని, కాయ సరిగా పట్టలేదని రైతులు చెబుతున్నారు. అప్పులు చేసి సాగు చేశామని, ఇప్పుడు ఆ అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదని వాపోతున్నారు. కుటుంబ పోషణ కూడా భారంగా మారిందని కన్నీటి పర్యంతమవుతున్నారు.మరోవైపు నిత్యావసర వస్తువులు, ఇతర సరుకుల ధరలు పెరగడంతో ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయింది. రైతుల చేతిలో డబ్బులు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లోని మార్కెట్లలో కూడా వ్యాపారాలు మందగించాయి. దీని ప్రభావం చిరు వ్యాపారులపై కూడా పడుతోంది.ప్రభుత్వం స్పందించి పంట నష్టాన్ని అంచనా వేయాలని, నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు. అలాగే రుణాల మాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ వంటి చర్యలు చేపట్టి అన్నదాతలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు కోసం పట్టు వస్త్రాలు యరపతినేని కుటుంబం



పల్నాడు జిల్లా గురజాల మండలం రిపోర్టర్,వెంకట శివ ప్రజా న్యూస్ ఈరోజు కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు గారు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. గురజాల నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.గత సంవత్సరం, 2025 డిసెంబర్ 20న పిడుగురాళ్లలో కన్నుల పండుగగా నిర్వహించిన శ్రీనివాస కళ్యాణం తరహాలోనే, స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం దాచేపల్లి లేదా గురజాలలో సుమారు 50 వేల మంది భక్తులతో మరోసారి భారీ స్థాయిలో శ్రీవారి కళ్యాణం నిర్వహించే విషయం పై టీటీడీ అధికారులతో చర్చించారు.

గోపాలపట్నంలో అంగన్వాడీ ఉత్సవం

-సూపర్వైజర్ ఎస్.కె. రంజాన్ బీబీ ఆధ్వర్యంలో కార్యక్రమం..

- శ్రీమంతం, అన్నప్రాసనతో పాటు పోషకాహారంపై అవగాహన





పాయకరావుపేట(గోపాలపట్నం), అక్టోబర్ 8 ప్రజా న్యూస్ నెట్వర్క్:

పాయకరావుపేట మండలం గోపాలపట్నం గ్రామంలో 'పోషక ఆహారంతో ఆరోగ్యకరమైన కుటుంబం' అంశంపై పోషణ, అంగన్వాడీ ఉత్సవాన్ని నిర్వహించారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నక్కపల్లి ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ సూపర్వైజర్ ఎస్.కె. రంజాన్ బీబీ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు. ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలను సన్మానించారు.గర్భిణులకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాల్సిన అవసరంపై ప్రజలకు వివరించారు. అంగన్వాడీ కార్యకర్తలు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు.పీఎంఎంవీవై, మిషనరీతో పాటు ఇతర కార్యక్రమాల వివరాలను ప్రజలకు తెలియజేశారు. పోషకాహారం, అంగన్వాడీ సేవల ప్రాధాన్యాన్ని వివరించారు.

బహదూర్ పల్లి 294 డివిజన్లో 32 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి



కుత్బుల్లాపూర్. అక్టోబర్.8 ప్రజా న్యూస్ నెట్వర్క్ ..

ప్రజలు పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారంగా, గండి మైసమ్మ సర్కిల్ నుండి పిస్తా హౌస్ మీదుగా పోచంపల్లి చింతకుంట వరకు భూగర్భ డ్రైనేజీ పనులకు రూ. 32 లక్షల వ్యయంతో కాంగ్రెస్ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి పనులను ప్రారంభించారు.ఈ ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలవడం, దుర్గంధం వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారంగా ఈ ఊ జి డి లైన్ ఎంతో ఉపయోగపడుతుంది.పనులు ప్రారంభించిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు , స్థానిక ప్రజలు కిషోర్ రెడ్డి కి కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి మాజీ కౌన్సిలర్ రాము గౌడ్ తలారి యాదగిరి ముదిరాజ్ , ఏ ఆర్ సాదు యాదవ్ మైనార్టీ నాయకులు అక్బర్ భాయ్ అమర్ పటేల్ మరియు స్థానిక నాయకులు పాల్గొనడం జరిగింది

కుల రహిత సమాజమే కెవిపిఎస్ లక్ష్యం

కెవిపిఎస్ జెండా ఆవిష్కరణ



సీఐటీయూ నాయకులు శ్రీనివాస్ ప్రజా సంఘాల నాయకులు దావీదు చారి తదితరులు పాల్గొన్నారు.

(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 8 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ 29వ ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా సదాశివపేట పేట్ లోని సీఐటీయూ కార్యాలయం ముందు జెండాను ఎగురవేశారు ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ మాట్లాడుతూ కేవీపీఎస్ 1998 అక్టోబర్ రెండున ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్యాలతో చారిత్రిక అవసరంగా ఏర్పడిందని గత 28 సంవత్సరాల కాలంలో అనేక సమస్యలపై పోరాడిందని ఎస్సీ ఎస్టీ కమిషన్, దళితవాడల అభివృద్ధి కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం, దళితులకు 100 యూనిట్ల ఉచిత విద్యుత్తు, స్మశాన స్థలాలు, కులాంతర వివాహ ప్రోత్సాహకాలు కోసం పోరాడిందని రాష్ట్రంలో 153 కుల దురంకార హత్యలు జరిగాయని బాధితులకు అండగా నిలబడింది కెవిపిఎస్ అని అన్నారు ఎక్కడ కుల వివక్ష, అంటరానితనం, అవమానాలు జరిగిన బాధితుల పక్షాన ముందుండి సామాజిక ప్రజా సంఘాలను కలుపుకొని పోరాడిందని అన్నారు ప్రస్తుతం భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తున్నారని రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుని యొక్క బాధ్యత అని ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని నీరుగారుస్తున్నారని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని ప్రైవేటీకరణ ప్రోత్సహిస్తుందని రిజర్వేషన్ల రక్షణ కోసం పోరాడుదామని కులవివక్ష సామాజిక అనుచివేత ఆర్థిక దోపిడికి వ్యతిరేకంగా విశాల ఐక్య ఉద్యమాలు నిర్వహిద్దామని అందరికీ విద్య, అందరికీ వైద్యం కోసం, కుల రహిత సమాజం కోసం పోరాడుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మల్లేశం,సుధాకర్, రైతు సంఘం జిల్లా నాయకులు భూషణం, వ్యవసాయకార్మిక సంఘం నాయకులు ఏషోబ్,

కార్మిక హక్కుల పరిరక్షణ కోసం డిసెంబర్ 1-3 తేదీలలో ఆక్యూపై ఢిల్లీ- మార్చ్ టు పార్లమెంట్ కార్యక్రమం జయప్రదం చేయండి

బీర్ పరిశ్రమలలో డిమాండ్స్ డేలో పాల్గొన్న సిఐటియు జిల్లా అధ్యక్షులు కా॥ బీరం మల్లేషం



(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 8 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్

కార్మిక హక్కుల పరిరక్షణ, లేబర్ కోడ్ల రద్దు కోసం డిసెంబర్ 1-3 వరకు ఢిల్లీలో జరుగనున్న ఆక్యూపై ఢిల్లీ ఆందోళనలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని మార్చ్ టు పార్లమెంట్ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేషం కోరారు. అఖిల భారత బీర్ మరియు డిస్టిలరీ పరిశ్రమల యూనియన్స్ కోఆర్డినేషన్ కమిటి పిలుపు మేరకు ఈ రోజు సంగారెడ్డి జిల్లాలో ఉన్న బీర్ మరియు డిస్టిలరీ పరిశ్రమల కార్మికులు "డిమాండ్స్ డే"ను పాటించారు. కాల్బుర్గ్ బీర్ పరిశ్రమ ముందు జరిగిన డిమాండ్డేలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బీర్, డిస్టిలరీ పరిశ్రమల కార్మికుల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో ఇటీవల సర్వేలు జరిపి వచ్చిన సమస్యలపై డిమాండ్సును రూపొందించినట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బీర్-డిస్టిలరీ పరిశ్రమలలో ఉన్న యూనియన్లతో కలిపి జాతీయ కోఆర్డినేషన్ కమిటి ఏర్పాటు చేశామని ఆ కమిటి ఆధ్వర్యంలో ఆయా పరిశ్రమల కార్మికుల సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలని ఇటీవల హైద్రాబాద్లో జరిగిన జాతీయ సదస్సు నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా అక్టోబర్ 8న దేశవ్యాప్తంగా బీర్ మరియు డిస్టిలరీ పరిశ్రమలలో డిమాండ్స్ ను పాటిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నో పోరాటాలు, త్యాగాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్కోడ్లు కార్మిక హక్కుల్ని హరించేవిధంగా ఉన్నాయని, కార్మిక సంఘాల ఉనికికే ప్రమాదంగా మారాయని వీటి రద్దు కోసం కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని మల్లేషం పిలుపునిచ్చారు. లేబర్ కోడ్ల రద్దు, కనీస వేతనాల పెంపు, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం అక్టోబర్ 25న హైద్రాబాద్లో చేపట్టనున్న భారీ ఆందోళనలో బీర్, డిస్టిలరీ కార్మికులు పెద్ద ఏత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ క్లస్టర్ కన్వీనర్ సిహెచ్ శ్రీదర్, కాల్బుర్గ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మోహన్రెడ్డి, నాయకులు గోవర్ధన్ నరేందర్, శివ, సుధాకర్, మురళి మరియు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి మౌలిక వసతుల కల్పన

ప్రజా అవసరాలపై వివక్ష లేకుండా పనిచేయాలి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో శతశాతం ఫలితాలు సాధించాలి

: యనమల రామకృష్ణుడు



తుని, అక్టోబర్ 8 ప్రజా న్యూస్ నెట్వర్క్:

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వినియోగించనున్నట్లు మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు.తేటగుంట క్యాంప్ కార్యాలయంలో ఎస్.అన్నవరం, కుమ్మరిలోవ, రేఖవానిపాలెం, తాళ్లూరు తదితర గ్రామాలకు చెందిన కూటమి నాయకులు, గ్రామ పెద్దలు యనమల రామకృష్ణుడిని కలిశారు.ఈ సందర్భంగా గ్రామ నాయకత్వాలు ప్రజాహితానికి అనుగుణంగా పనిచేయాలని యనమల సూచించారు. ప్రజల అవసరాలను తీర్చడంలో ఎలాంటి వివక్షకు తావివ్వకుండా వారి ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రజాభిమానం పొందినప్పుడే రాజకీయాల్లో రాణించగలరని పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో శతశాతం ఫలితాలు సాధించేలా పనిచేయాలని కూటమి శ్రేణులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించాలని యనమల దిశానిర్దేశం చేశారు.

నిత్యావసర ధరలు తగ్గించాలని ఐద్వా సంతకాల సేకరణ

- రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల సంతకాల సేకరణలో భాగంగా పాయకరావుపేటలో కార్యక్రమం..

ధరల పెరుగుదలపై ప్రజల సమస్యలు తెలుసుకున్న జిల్లా ప్రధాన కార్యదర్శి



పాయకరావుపేట, అక్టోబర్ 8 ప్రజా న్యూస్ నెట్వర్క్:

పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఐద్వా ఆధ్వర్యంలో పాయకరావుపేటలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఐదు లక్షల సంతకాల సేకరణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.పాయకరావుపేట కాంప్లెక్స్ సమీపంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్వాసితులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో బియ్యం, పంచదార, వంటనూనె, కూరగాయలు తదితర నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని ఐద్వా పేర్కొంది. వంట గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు కూడా పెరగడంతోపాటు పల్లెలు, పట్టణాల్లో పనులు తగ్గిపోయాయని తెలిపింది. చాలీచాలని ఆదాయంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంది. ఈ ఏడాది పండగ దిగుబడి తగ్గుతుందని భావిస్తున్న వ్యాపారస్తులు అక్రమ నిల్వలకు పాల్పడటంతో పాటు ధరలను పెంచుతున్నారని ఐద్వా తెలిపింది. రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల సరుకులు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అవి ఇంకా అమల్లోకి రాలేదని పేర్కొంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని ఐద్వా డిమాండ్ చేసింది.కార్యక్రమంలో చిన్నారి, శిరీష, రమ్య, అంజమ్మ పాల్గొన్నారు.

డా. ఏఎస్ రావు నగర్‌లో రూ.1.83 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 8 :

(ప్రజా న్యూస్ నెట్‌వర్క్) డా. ఏఎస్ రావు నగర్ వార్డు నం.15 పరిధిలో రూ.1.83 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 7 అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.ప్రధానంగా పలు ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు స్టార్మ్ వాటర్ డ్రైనేజీ పనులను చేపట్టనున్నారు. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా ఈ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.అయ్యప్ప స్వామి దేవాలయం, సౌత్ కమలా నగర్ బైలేన్లు, మహేష్ నగర్ , గాయత్రి నగర్ రోడ్డు, నాయక్రాంతి నగర్‌నేతాజీ నగర్ జంక్షన్, శ్రీనివాస్ నగర్, కమలా నగర్, శ్రీనగర్ కాలనీ, సుభాష్ చంద్ర నగర్, న్యూ శ్రీనివాస్ నగర్, వీ.ఎన్. రెడ్డి నగర్ తదితర ప్రాంతాల్లో ఈ అభివృద్ధి పనులు జరగనున్నాయి.

1. అయ్యప్ప స్వామి దేవాలయం, సౌత్ కమలా నగర్ పరిధిలో సీసీ రోడ్లు, బైలేన్ల నిర్మాణం రూ.30.50 లక్షలు
2. మహేష్ నగర్ నుంచి గాయత్రి నగర్ రోడ్డు వరకు సీసీ రోడ్డు రూ.19 లక్షలు
3. నాయక్రాంతి నగర్ ప్లాట్ నం.58 నుంచి నేతాజీ నగర్ జంక్షన్ వరకు స్టార్మ్ వాటర్ డ్రైన్ రూ.52 లక్షలు 4. ఆటోస్టాండ్, శ్రీనివాస్ నగర్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వద్ద కమలా నగర్‌లో సీసీ రోడ్లు రూ.18 లక్షలు
5. పోచమ్మ దేవాలయం, శ్రీనగర్ కాలనీలో సీసీ రోడ్లు రూ.16.50 లక్షలు
6. సుభాష్ చంద్ర నగర్‌లో హెచ్.నెం. 9-124/బి నుంచి రీమ్ డిజైన్ టెక్నాలజీస్ వరకు సీసీ రోడ్డు రూ.28 లక్షలు
7. న్యూ శ్రీనివాస్ నగర్ రోడ్లు 10, 11, 12తో పాటు వీ.ఎన్. రెడ్డి నగర్‌లో కల్వర్ట్ సమీపంలో సీసీ రోడ్లు , రూ.19 లక్షలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డా. ఏఎస్ రావు నగర్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో





బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు శిరీష సోమ శేఖర్ రెడ్డి, కొత్త రామారావు మాజీ డివిజన్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాలనీ వాసులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి ఎంపీ ఈటల రాజేందర్



ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 7 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్): హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) కింద వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్న దాదాపు 17 వేల మంది ఉద్యోగులు గత 15 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారు. వీరిలో డాక్టర్లు, నర్సులు, టెక్నికల్ సిబ్బంది తదితర విభాగాలకు చెందిన ఉద్యోగులు ఉన్నారు.

దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఉద్యోగులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు క్రమబద్ధీకరించి, పర్మినెంట్ ఉద్యోగులుగా కొనసాగిస్తున్నాయి. అయితే తెలంగాణలో మాత్రం ఇంతకాలంగా సేవలందిస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు ఇప్పటివరకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించకపోవడం బాధాకరం ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు.ఎన్ హెచ్ ఎం పథకంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూరుస్తున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలో ఉద్యోగుల విధివిధానాలు, ఉద్యోగ భద్రత, ఇతర సౌకర్యాలపై తగిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది.గత 10,15 సంవత్సరాలుగా ఆరోగ్య శాఖలో కీలకమైన సేవలు అందిస్తున్న సుమారు 17 వేల మంది ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను డాక్టర్ల నుంచి టెక్నికల్ సిబ్బంది వరకు పర్మినెంట్ చేయాలన్న వారి డిమాండ్‌ను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలి.ఈ డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 13న రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ల ముందు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు చేపట్టనున్న ధర్నాకు నా సంపూర్ణ మద్దతు ఇస్తాను అని ఎంపీ ఈటల రాజేందర్ తెలియజేసారు.

బాచుపల్లిలో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 40వ స్టోర్ శుభారంభం

బాచుపల్లి, మియాపూర్ రోడ్డులోని అమీన్‌పూర్‌లో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్

కుత్బుల్లాపూర్. అక్టోబర్.8.ప్రజా. న్యూస్ నెట్వర్క్
తమ 40వ స్టోర్‌లి కు శుభారంభం చేసింది. ఈ నూతన స్టోర్‌లో దసరా, దీపావళి ప్రత్యేక కలెక్షన్స్‌లో భాగంగా కుటుంబంలో అన్ని తరాల వారి అభిరుచులను ప్రతిబింబించే సంప్రదాయ చీరెలు, పండగ అలంకరణ దుస్తులు, సరికొత్త డిజైన్స్ వంటి వైవిధ్యభరిత ఉత్పత్తులను సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ నిర్వాహకులు ఒకేచోట విక్రయానికి అందుబాటులో ఉంచడం విశేషం. ప్రముఖ నటీమణి కుమారి వైష్ణవి చైతన్య జ్యోతిని వెలిగించి, రిబ్బన్ కత్తిరించడం ద్వారా ఈ సరికొత్త స్టోర్ శుభారంభానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున షాపింగ్‌ప్రియులు విచ్చేసి, సౌత్ ఇండియా షాపింగ్‌మాల్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుమారి వైష్ణవి చైతన్య మాట్లాడుతూ... బాచుపల్లిలో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ తన చేతులమీదుగా శుభారంభం చేసుకోవడం ఆనందకర విషయం అన్నారు. ముఖ్యంగా దసరా, దీపావళి పర్వదినాల సందర్భంగా కుటుంబసభ్యుల అభిరుచులను ప్రతిబింబించే వైవిధ్యభరిత వస్త్రాలు ఈ సరికొత్త స్టోర్‌లో అందుబాటులో ఉండటం విశేషమని ఆమె అన్నారు. ఈ సరికొత్త స్టోర్స్ శు భారంభం సందర్భంగా సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ యాజమాన్యం వారు విశ్వనగరంగా విస్తరిస్తున్న హైదరాబాద్‌లోని బాచుపల్లి ప్రాంత షాపింగ్‌ప్రియులకు హృదయపూర్వక స్వాగతం పలికి, కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీ పొట్టి వెంకటేశ్వర్లు, ఛైర్‌పర్సన్ & హోల్-టైం డైరెక్టర్ : "విశ్వనగరంగా విస్తరిస్తున్న హైదరాబాద్‌లోని



బాచుపల్లి ప్రాంతంలో 40వ స్టోర్‌ను ప్రారంభించడం మాకు ఎంతో ఆనందంగా, మరెంతో గర్వకారణంగా ఉంది. ఈ ప్రాంతంలో షాపింగ్‌ప్రియుల కుటుంబాల సమాఖ్య పెద్ద ఎత్తున ఉండటం, వారి పర్వదిన అవసరాలకు, వివాహ వేడుకలకు సరితూగే వస్త్రాలను మేము అందజేయడం సంతోషదాయకం" అన్నారు.

శ్రీ శీర్ణ రాజమౌళి, మేనేజింగ్ డైరెక్టర్ : "దసరా, దీపావళి పర్వదినాలకు, వివాహ వేడుకలకు, కుటుంబసభ్యుల అందరి అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వారి అభిరుచులకు అనువైన వస్త్ర ఉత్పత్తులను హాయిగొలిపేలా, అత్యంత సౌకర్యంతో అందజేయడమే మా లక్ష్యం" అన్నారు.

శ్రీ తిరువీధుల ప్రసాదరావు, హోల్-టైం డైరెక్టర్ : "మీకు సంప్రదాయాన్ని ప్రతిబింబించే పట్టుచీరెలు కావాలన్నా, పండగ చీరెలు కావాలన్నా, క్యాజువల్ వేర్ కావాలన్నా, కుటుంబంలోని అన్నితరాల వారినీ మెప్పించే వెరైటీలు మా సరికొత్త స్టోర్‌లో ఉన్నాయి" అన్నారు.

పవిత్ర దసరా, దీపావళి పర్వదినాలు, అదేవిధంగా వివాహది శుభకార్యాల సందర్భంగా పూర్తి కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బాచుపల్లిలోని సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 40వ స్టోర్ అందిస్తున్న ప్రత్యేక కలెక్షన్లు:

లి మహిళల కోసం: అందమైన కంచి పట్టుచీరెలు, ఫ్యాన్సీ చీరెలు, భారతదేశ వ్యాప్తంగా మాస్టర్ వీవర్స్ రూపొందిస్తున్న కళాత్మక సమర్పణలు, పెళ్లికుమార్తెకు వన్నె తెచ్చే వైవిధ్యభరిత సంప్రదాయ వస్త్రాలు

లి పురుషుల కోసం: అద్భుతమైన డిజైనర్ కుర్తాలు, సాంప్రదాయిక ఎత్నిక్ వస్త్రాలు, ఫార్మల్ సూట్స్, అధునాతన క్యాజువల్ స్టైల్స్

లి చిన్నారుల కోసం: ఆకర్షణీయమైన అందాల రంగుల్లో ఆకట్టుకునే ట్రెండీ ఫెస్టివల్ సూట్స్

సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ వారు బాచుపల్లిలోని మియాపూర్ రోడ్డు, అమీన్‌పూర్ లో సరికొత్తగా ప్రారంభించిన 40వ స్టోర్ కు విచ్చేసి... దసరా, దీపావళి పర్వదినాల సందర్భంగా ఆహ్లాదకరమైన షాపింగ్ అనుభూతిని పొందవలసిందిగా, ప్రారంభోత్సవ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవలసిందిగా... బాచుపల్లి, మియాపూర్, అమీన్‌పూర్ పరిసర ప్రాంతాలకు చెందిన షాపింగ్‌ప్రియులకు ఆత్మీయ స్వాగతం పలుకుతున్నారు.

రెండవ రోజు సంగారెడ్డిలో దీక్ష కొనసాగించిన జగ్గారెడ్డి, నిర్మల



(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 8 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

తమ అగ్రనేత ఉద్యమం చేసినన్నాళ్లు తమ పోరాటం కూడా కొనసాగుతుందని వెల్లడి

జగ్గారెడ్డి దంపతుల దీక్షకు మద్దతుగా తరలివచ్చిన ప్రజా సంఘాలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, సంగారెడ్డి ప్రజలుసంఘీభావం తెలిపిన పొదెం వీరయ్య, ధర్మపురి సంజయ్, సంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డికేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి చేపట్టిన దీక్ష రెండో రోజూ కొనసాగింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు రైతులు, వివిధ సంఘాల నాయకులు దీక్షా శిబిరానికి తరలివచ్చి సంఘీభావం తెలిపారు.భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, నిజామాబాద్ మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, సంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి దీక్షా శిబిరాన్ని సందర్శించి జగ్గారెడ్డి దంపతులకు మద్దతు పలికారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశ ప్రజలందరూ రాహుల్ గాంధీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సంగారెడ్డి నియోజకవర్గంలో రానున్న రోజుల్లోనూ సంఘీభావ నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జగ్గారెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కరువు మండలంగా అనంతసాగరాన్ని గుర్తించాలి

ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు చదలవాడ హరీష్ కుమార్ సూచనల మేరకు

ముత్తంశెట్టి కృష్ణ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

అనంతసాగరం అక్టోబర్ 8 ప్రజాన్యూస్, రిపోర్టర్. యు. ప్రవీణ్ కుమార్ :
మండలంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, సాగునీటి కొరతతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అనంతసాగరం మండలాన్ని కరువు మండలంగా గుర్తించాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు చదలవాడ హరీష్ కుమార్ సూచనల మేరకు, అనంతసాగరం మండల జనసేన పార్టీ సీనియర్ నాయకులు ముత్తంశెట్టి కృష్ణ ఆధ్వర్యంలో నాయకులు మండల తహసీల్దార్ కే. వీర వసంతరావును కలిసి వినతిపత్రం అందజేశారు.మండలంలోని పలు గ్రామాల్లో సాగునీరు అందక పంట పొలాలు బీడుగా మారుతున్నాయని వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు సాగు చేసుకోలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారని నాయకులు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. వర్షాభావ పరిస్థితులతో పాటు సాగునీటి కొరత కారణంగా రైతు కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.మండలంలోని ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులను పరిశీలించి, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని అనంతసాగరం మండలాన్ని కరువు మండలంగా గుర్తించేలా చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. రైతుల పరిస్థితిని అధికారుల



దృష్టికి తీసుకెళ్లి, కరువు పరిస్థితులపై తగిన పరిశీలన జరిగేలా చూడడమే లక్ష్యంగా వినతిపత్రం అందజేసినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ నాయకులు ఎం. కృష్ణ ముస్తాపురం, ఉప్పలపాడు జనసేన పార్టీ నాయకులు ఎం. బుజ్జిరాజు వై. రమేష్ ఏ. ప్రసాద్ ఏ. ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జైవీర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

32 మంది కాంగ్రెస్ కార్యకర్తల రక్తదానం..

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు



త్రిపురారం మండలం, అక్టోబర్ 08, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, రిపోర్టర్ రామావత్ గాసిరాం :
నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఆలంపల్లి జానయ్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత హాజరయ్యారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. 32 మంది కాంగ్రెస్ కార్యకర్తలు రక్తదానం చేశారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, చంద్రారెడ్డి, అనంతరెడ్డి, నర్సి, గట్టు యాదగిరి, రంగారెడ్డి, నజీమ్, రమేష్‌రెడ్డి, పీబీ శ్రీను, పీబీ రవి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, వీరయ్య, బాలకృష్ణ, ఉస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

రూప్లాతండాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

అర్హులైన లబ్ధిదారులకు కార్డులు అందజేసిన గ్రామ సర్పంచ్ రఘునాయక్



త్రిపురారం మండలం, అక్టోబర్ 08, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, రిపోర్టర్ రామావత్ గాసిరాం :

త్రిపురారం మండలం రూప్లాతండా గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ ధనావత్ రఘునాయక్, ఉపసర్పంచ్ ధనావత్ మంగ్తానాయక్ ఆధ్వర్యంలో కార్డులు అందజేశారు. కార్యక్రమంలో జీపీఓ ప్రవీణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, మాజీ సర్పంచ్ జాయరాం, కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షుడు దానావత్ రవినాయక్, డీలర్ హుస్సేన్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై దాడికి నిరసనగా బ్లాక్ డే ర్యాలీ

- ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలి.. కాంగ్రెస్ నేతల డిమాండ్

త్రిపురారం మండలం, అక్టోబర్ 08, ప్రజా న్యూస్ నెట్‌వర్క్ :
ఢిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఇండియా కూటమి ఎంపీలపై పోలీసులు దాడి చేశారన్న ఆరోపణలను నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ పిలుపు మేరకు త్రిపురారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు బ్లాక్ డే ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత పాల్గొని ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేసి అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆలంపల్లి జానయ్య, బుచ్చిరెడ్డి, మర్ల చంద్రారెడ్డి, కాసిరెడ్డి నరేష్, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు



పాల్గొన్నారు.